**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:153 | volume::1, Issue:153 | బుధవారం 31 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవారి దర్శనం



**తిరుమల:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలలోని తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంను దర్శించుకున్నారు. పవిత్రమైన ఈ ప్రత్యేక రోజున శ్రీవారి వైకుంఠ ద్వారం గుండా ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిశ్రీవారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఆచారాలను పాటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం శ్రీవారిని ప్రార్థించినట్లు సమాచారం. వైకుంఠ ఏకాదశి రోజున తిరుమలలో భక్తుల సందడి నెలకొనగా, భద్రతా ఏర్పాట్ల మధ్య సీఎం దర్శనం ప్రశాంతంగా ముగిసింది.నివైకుంఠ ఏకాదశి హిందూ సంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ రోజున శ్రీవారి దర్శనం చేసుకుంటే మోక్షప్రాప్తి కలుగుతుందనే విశ్వాసంతో దేశం నలుమూలల నుంచి భక్తులు తిరుమలకు తరలివచ్చారు. ముఖ్యమంత్రి దర్శనంతో ఈ పర్వదినానికి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఎన్నారై బీఆర్ఎస్ యూకే విభాగం
# 15వ వార్షికోత్సవం



**హైదరాబాద్:**ఎన్నారై బీఆర్ఎస్ యూకే విభాగం 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆ విభాగం అధ్యక్షుడు నవీన్ రెడ్డి నేతృత్వంలోని బృందం హైదరాబాద్‌లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు కల్వకుంట్ల తారక రామారావులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేక్ కట్ చేసి ఎన్నారై బీఆర్ఎస్ యూకే విభాగానికి శుభాకాంక్షలు తెలిపారు. విదేశాల్లో ఉంటూనే పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న తీరును ఆయన ప్రశంసించారు.నితర్వాత ఎన్నారై బీఆర్ఎస్ యూకే నేతలు పార్టీ అధినేత కేసీఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి లండన్ వేదికగా ఎన్నారై బీఆర్ఎస్ యూకే విభాగం నిర్వహించిన పోరాటాన్ని ఎప్పటికీ మరవలేమని కేసీఆర్ పేర్కొన్నారు. అన్ని సందర్భాల్లో పార్టీ గొంతుకగా నిలుస్తూ ఖండాంతరాల్లో నిరంతరం పనిచేస్తున్న మీ కృషి ప్రశంసనీయమని తెలిపారు. అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, తెలంగాణ ప్రజలకు అండదండలుగా ఉంటూ ప్రభుత్వంపై పోరాటం కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.నిఈ సందర్భంగా ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్, కేటీఆర్‌ల నాయకత్వంలో గులాబీ జెండా మోసే అవకాశం కల్పించినందుకు ఎప్పటికీ కృతజ్ఞులమని తెలిపారు. దూరంగా ఉన్నా పార్టీ కోసం పని చేసే అవకాశం తమకు గర్వకారణమన్నారు. 15 ఏళ్లుగా తమ బృందాన్ని ప్రోత్సహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు, వివిధ ప్రవాస సంస్థలు, మీడియా సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తూ కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా శ్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు.నిఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, గ్లోబల్ కో–ఆర్డినేటర్ మహేష్ బిగాల, అడ్వైసరీ బోర్డు చైర్మన్ సిక్కా చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షుడు సతీష్ రెడ్డి గొట్టెముక్కల, కార్యదర్శి రవి ప్రదీప్ పులుసు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంప్రదాయాలను యువతకు అనుసంధానించాలి
# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము





**గుమ్లా:** జార్ఖండ్ రాష్ట్రంలోని గుమ్లాలో నిర్వహించిన అంతర్రాజ్యీయ జనసాంస్కృతిక సమాగమం  కార్తీక్ జాత్ర కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె గిరిజన సమాజ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. గిరిజన సమాజాల సంప్రదాయాలను యువతకు, భవిష్యత్ తరాలకు అనుసంధానించడం అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు.నిఅభివృద్ధి మార్గంలో ముందుకు సాగుతున్న వేళ, గిరిజన వారసత్వం, గుర్తింపును కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని రాష్ట్రపతి సూచించారు. ఆధునిక విద్య, సాంకేతికతను స్వీకరిస్తూనే తమ మూలాలను మరిచిపోకూడదని యువతకు ఆమె హితవు పలికారు. సంప్రదాయం, అభివృద్ధి రెండూ పరస్పరం విరుద్ధాలు కావని, రెండింటిని సమన్వయం చేసుకుంటేనే సమగ్ర పురోగతి సాధ్యమవుతుందని అన్నారు.నికార్తీక్ జాత్ర వంటి సాంస్కృతిక ఉత్సవాలు గిరిజన సమాజ జీవన విధానం, కళలు, ఆచారాలను దేశానికి పరిచయం చేసే వేదికలుగా నిలుస్తున్నాయని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గిరిజన సంస్కృతి పట్ల గౌరవం పెరుగుతుందని, యువతలో ఆత్మవిశ్వాసం బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.నిదేశ అభివృద్ధిలో గిరిజన సమాజానికి ప్రత్యేక స్థానం ఉందని, వారి సంప్రదాయ జ్ఞానం, ప్రకృతి పట్ల ఉన్న గౌరవ భావన నేటి సమాజానికి మార్గదర్శకమని రాష్ట్రపతి అన్నారు. గిరిజన వారసత్వాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడమే నిజమైన ప్రగతిగా ఆమె పేర్కొన్నారు.

## వైట్ టైగర్ ఎయిర్ డిఫెండర్స్ ఘన విజయం



**న్యూఢిల్లీ:** భారత సైన్యానికి చెందిన భారత సైన్యం వైట్ టైగర్ ఎయిర్ డిఫెండర్స్ విభాగం ఇటీవల నిర్వహించిన సైనిక విన్యాసాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. అత్యంత వేగంగా కదిలే గగన లక్ష్యాలు, తక్కువ రాడార్ ప్రతిఫలనం కలిగిన క్వాడ్‌కాప్టర్ డ్రోన్లపై అత్యంత ఖచ్చితమైన దాడులు నిర్వహించి విజయాన్ని సాధించింది.నిఆధునిక క్షిపణి వ్యవస్థలను వినియోగిస్తూ చేపట్టిన ఈ సాధనలో ప్రతి క్షిపణి ప్రయోగం నేరుగా లక్ష్యాన్ని తాకడం విశేషంగా మారింది. దీనితో వైట్ టైగర్ ఎయిర్ డిఫెండర్స్ విభాగానికి ఉన్న ఖచ్చితత్వం, సాంకేతిక నైపుణ్యం, యుద్ధ సామర్థ్యం స్పష్టంగా బయటపడింది. సంక్లిష్ట గగన ముప్పులను ఎదుర్కొనేందుకు భారత సైన్యం ఎంతగా సిద్ధంగా ఉందో ఈ విన్యాసాలు చాటిచెప్పాయి.నిఈ విన్యాసాల ద్వారా గగనతల భద్రతలో భారత సైన్యం కలిగిన బలమైన నియంత్రణ, సమన్వయం మరోసారి రుజువైంది. శత్రు డ్రోన్లు, వేగవంతమైన విమాన లక్ష్యాలను తక్షణమే గుర్తించి నిర్వీర్యం చేసే సామర్థ్యం దేశ రక్షణకు కీలకంగా మారిందని సైనిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.నివైట్ టైగర్ ఎయిర్ డిఫెండర్స్ సాధించిన ఈ విజయం, భారత సైన్యం ఉన్నత స్థాయి యుద్ధ సన్నద్ధతను, అప్రమత్తతను ప్రతిబింబిస్తోంది. ఆధునిక సాంకేతికతతో పాటు శిక్షణ పొందిన సిబ్బంది సమన్వయంతో దేశ గగనతల భద్రత మరింత బలపడుతోందని అధికారులు తెలిపారు.


## దుర్గం చెరువు ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం




**హైదరాబాద్:** చుట్టూ ఎత్తైన కొండల మధ్య సీక్రెట్ లేక్‌గా పేరొందిన దుర్గం చెరువును ఆక్రమణల చెర నుంచి విడిపించే దిశగా హైడ్రా కీలక చర్యలు చేపట్టింది. మాధాపూర్ ఇనార్బిట్ మాల్ వైపు దుర్గం చెరువు పరిధిలో అక్రమంగా ఆక్రమించిన సుమారు ఐదు ఎకరాల భూమిని హైడ్రా అధికారులు మంగళవారం తొలగించారు. మట్టితో నింపి వాహనాల పార్కింగ్‌గా ఉపయోగిస్తూ ప్రతి నెలా భారీగా అద్దెలు వసూలు చేస్తున్న దందాకు హైడ్రా చెక్ పెట్టింది. అక్కడున్న వాహనాలను ఖాళీ చేయించి తాత్కాలికంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, మట్టి తొలగింపుకు చర్యలు చేపట్టింది.నిదుర్గం చెరువులో జరుగుతున్న బహిరంగ ఆక్రమణలపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని ఆదేశించారు. విచారణలో ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ కావడంతో, కమిషనర్ ఆదేశాల మేరకు ఐదు ఎకరాల మేర అక్రమ నిర్మాణాలు, మట్టి నింపుదలను తొలగించారు. ఈలోపు చెరువు పరిధిలో ఉన్న ఆక్రమణలను ఒక్కొక్కటిగా తొలగిస్తూ దుర్గం చెరువును మళ్లీ ప్రజల కోసం జీవంత సరస్సుగా మార్చే దిశగా చర్యలు కొనసాగిస్తోంది.

## న్యూ ఇయర్ పేరుతో సైబర్ మోసాలు

**హైదరాబాద్:**నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని తెలంగాణ పోలీస్ హెచ్చరించింది. న్యూ ఇయర్ పేరుతో ఉచిత బహుమతులు, గిఫ్ట్ కార్డులు, క్యాష్ రివార్డులు అంటూ




అపరిచిత లింక్‌లు పంపించి ప్రజలను మోసం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఇలాంటి లింక్‌లను క్లిక్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నిగ్రీటింగ్స్ కోసం అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే లింక్‌లతో భద్రతా సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. క్యూఆర్ కోడ్‌లు లేదా అనుమానాస్పద లింక్‌ల ద్వారా బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారం దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ఉచిత బహుమతుల పేరిట వచ్చే సందేశాలు ఎక్కువగా సైబర్ మోసాలేనని స్పష్టం చేశారు.నిఅనుమానాస్పద లింక్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ షేర్ చేయకూడదని, తెలియని వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని సూచించారు. కొత్త సంవత్సర వేడుకల సమయంలో ఆనందం పేరుతో మోసాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ పోలీస్ కోరింది.నిసైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, లేదా సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరిస్తేనే సైబర్ నేరాలను అరికట్టడం సాధ్యమని తెలంగాణ పోలీస్ స్పష్టం చేసింది.

## రైతులకు ఇబ్బంది కలగకుండా ట్రాన్స్ పార్మర్ మంజూరు

**-ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కీ కృతజ్ఞతలు తెలిపిన...**
**-పాపయ్య పల్లి గ్రామ రైతులు...**

**బెజ్జంకి,డిసెంబర్ 30(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలానికి అనుసంధాన గ్రామం అయిన పాపయ్య పల్లి రైతులకు విద్యుత్ సమన్య ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికీ తీసుకుపోగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు కలగకుండ నూతన ట్రాన్స్ ఫార్మర్,32 విద్యుత్ స్తంభాలు,సరిపడు కేబుల్ వైరు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా రైతుల బాధను అర్థంచేసుకొని,ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ కీ సమాచారం అందజేసి, ట్రాన్స్ ఫార్మర్ రావడం కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,విద్యుత్ ఏఈ మహేష్,దేవస్థాన చైర్మన్ జెల్ల ప్రభాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య,మాజి సర్పంచ్ రావుల నరసయ్య, బండిపెల్లి రాజు,ఐలెని శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ మహేష్ ,రమేష్, మహేష్, నర్సింగరావు,పొట్లపల్లి శివ, నిచంద్రం, నారాయణరెడ్డి, శ్యామ్, రైతులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం

**పెబ్బేరు.డిసెంబర్30 (మన వార్తప్రతినిధి)** పెబ్బేరు మున్సిపాలిటీ లోని చెనిమిళ్ళ.పెబ్బేరు శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాలలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనాని భక్తిశ్రద్ధలతో భక్తులు దర్శించుకున్నారు. పెబ్బేరు లోని ఆలయంలో వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి వారికి అమృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ తో పూజలు స్వామివారికి పల్లకి సేవ, వైకుంఠ ద్వార దర్శనం అనంతరం స్వామి వారికి పుష్పార్చన తులశార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో హిందూ జాగృతం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం.లింగాష్టకం, కాలభైరవాష్టకం లను పాటించడం అనంతరం భవద్గీత పారాయణం చేయడం జరిగింది. నివక్తలచే ముక్కోటి వైకుంఠ ఏకాదశి విశిష్టతను భక్తులకు నివైకుంఠ ఏకాదశి హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన ఏకాదశి. ఇది ముఖ్యంగా శ్రీ మహావిష్ణువు ఆరాధనకు అంకితం. ఈ రోజు ఉపవాసం, జపం, ధ్యానం, పూజలు చేయడం ద్వారా పాపాలు తొలగిపోతాయని, మోక్షప్రాప్తి కలుగుతుందని విశ్వాసం ఉంది. ముఖ్యంగా వైష్ణవ సంప్రదాయంలో ఈ ఏకాదశికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందనీ వివరించారు. సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు స్వామికి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ, భూమి పరిరక్షణ సమితి సభ్యులు, షిరిడి సేవా సమితి సభ్యులు, అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు, శివ మారుతి ఆలయ కమిటీ సభ్యులు, రామలింగేశ్వర ఆలయ సేవా సమితి సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గాగిల్లాపూర్ నుండి గుగ్గిళ్ల గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణం

**-స్థల సేకరణ చేస్తున్న ఏఈ తిరుపతి రెడ్డి...**

**బెజ్జంకి, డిసెంబర్ 30(మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండంలోని గాగిల్లాపూర్ గ్రామం నుండి గుగ్గిళ్ల గ్రామానికి పోయే రహదారికి బిటి రోడ్డు నిర్మాణ అంచనా కొరకు కొలతలను ఏ ఈ తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జానకి రాజు,ఉపసర్పంచ్ చింతల పల్లి పద్మ, వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, సొల్లు బాలయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పాము రాజేంద్రప్రసా ద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## యోధ డయాగ్నొస్టిక్ సెంటర్ ని ప్రారంభించిన డాక్టర్ సంధ్యారాణి

**హన్మకొండ డిసెంబర్ 30 మన వార్త ప్రతినిధి** హన్మకొండలో మెరుగైన ఆరోగ్య పరీక్షల కొరకు యోదా డయగ్నస్టిక్స్ భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న ఆరోగ్య, డయగ్నోస్టిక్స్ సేవలందించేవారిలో ఒకటైన యోదా డయగ్నోస్టిక్స్, హన్మకొండలో తన ఆధునిక సదుపాయాలతో కూడిన కొత్త కేంద్రాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు డా.బి. సంధ్యారాణి, యం.డి. డి.జి.ఓ, డా.జి. శ్రీలక్ష్మి, డి.జి.ఓ., డా.జి. రమేష్, యం.డి. పిడియాట్రిక్ గార్లు హాజరయి ప్రారంభోత్సవం చేసారు. అత్యాధునిక సాంకేతిక పరికరాలు, ఆధునిక ల్యాబొరేటరీలు, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఈ కేంద్రం సంపూర్ణ ఆరోగ్య పరీక్ష సేవలను అందించనుంది. ఈ సందర్భంలో ముగ్గురు గౌరవనీయులైన అతిథులు సమాజానికి ప్రపంచ స్థాయి వైద్య సేవలను చేరువ చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు. క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, నిరోధక వైద్య పద్ధతుల ప్రాధాన్యతను వారు వివరించారు. యోదా డయగ్నోస్టిక్స్ కూడా అందరికీ ఆరోగ్య సేవలు సులభంగా, చేరువగా ఉండేలా ఇంటి వద్ద నమూనా సేకరణ, వేగవంతమైన రిపోర్టింగ్, పారదర్శక ధరల విధానం పై దృష్టి పెట్టిందని తెలియజేసింది. ఈ ప్రారంభోత్సవంతో, హన్మకొండ పరిసరల ప్రాంత ప్రజల ఆరోగ్య ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వామిగా నిలవాలని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని, బలమైన సమాజాలను నిర్మించాలని యోదా డయగ్నోస్టిక్స్ కోరుకుంటుంది.



## నూతన సంవత్సర వేడుకల్లో పరిమితులు దాటితే కఠిన చర్యలు : ఎస్సై అభిలాష్

**కోహెడ డిసెంబర్ 30 (మన వార్త రిపోర్ట్)** న్యూ ఇయర్ వేడుకలసందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా కోహెడ ఎస్సై అభిలాష్ మంగళవారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రోడ్లపై కేకులు కట్ చేయకూడదు . మరియు డీజే లు పెట్టకూడదు వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్ల పై వెళ్తున్న వారిని ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అనవసరంగా బయటకు పంపి ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. మండల ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించుకోవాలని ఎస్సై అభిలాష్ విజ్ఞప్తి చేశారు.



## అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**-ఘనంగా ఏర్పాట్లు నిర్వహించిన ఆలయ కమిటీ...**
**-చైర్మన్ చొల్లెటి శంకరయ్యనిభజనలు చేసి భక్త పారవశ్యం నింపిన భజన మండలి...**

**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 30, ( మన వార్త ప్రతినిధి)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ చోళ్ళేటి. శంకరయ్య ఆలయ కార్యనిర్వహణ అధికారి బూట్ల కవిత ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లుపూర్తి చేశారు. చల్లని పందిళ్లు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ప్రత్యేకంగా భక్తులకు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు. పోలీస్ శాఖ వారిచే ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత ఏర్పాటు చేయించారు అంతేకాకుండా భక్తుల కోసం భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించి భక్తులను భక్తి పారవశ్యంలో ఆనందంపజేశారు. అంతే కాకుండా ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఉత్సవాలకు వచ్చి విచ్చేసిన భక్తులకు మరియు సహకరించిన ఆలయ సిబ్బంది ఆలయ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి, ఆకవరం భావాణిశివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆలయ కమిటీ మెంబర్ దుబ్బాల శీను గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**-ప్రత్యేకంగా ఉత్తర ద్వారం ఏర్పాటు...**
**-ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్న భక్తులు...**
**-భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు...**

**గజ్వేల్ డిసెంబర్ 30 మన వార్త ప్రతినిధి** ముక్కోటి ఏకాదశి సందర్భంగా గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకున్నారు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు, గజ్వేల్ సి ఐ రవికుమార్, ట్రాఫిక్ సిఐ మురళి తో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, మహా అన్నప్రసాదం అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,గాడిపల్లి భాస్కర్, ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాస చార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ కైలాస లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ అందరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని అన్నారు ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు



## ఎర్రవల్లి లో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసిన సర్పంచ్ కవిత, రాంమోహన్ రెడ్డి



**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 30, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మంగళవారం మండల పశువైద్యులు శిరీష,భాస్కర్ లతో కలిసి సర్పంచ్ కవిత, రాంమోహన్ రెడ్డి గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ గొర్రెలు మేకలు చలికాలంలో రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, జీవాలు సుస్తుగా ఉంటే పశు వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పద్మ నగేష్, శ్రీశైలం యాదవ్ కృష్ణ యాదవ్, జంగులు యాదవ్ బాబు యాదవ్, మల్లేష్ యాదవ్, నర్సింలు యాదవ్ పాల్గొన్నారు.

## భాస్కర చారి 31వ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



**బెజ్జంకి,డిసెంబర్ 30(మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని చిలాపూర్ గ్రామంలో చిలాపూర్ మాజీ సర్పంచ్ శానగొండ భాస్కరాచారి 31 వ వర్ధంతి సందర్భంగా సురభి సూపర్ స్పెషాలిటీ మల్టీ హాస్పిటల్,సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో చీలాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సురభి హాస్పిటల్ పిఆర్ఓ పరశురాములు మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అందిస్తున్నటువంటి వైద్య సేవలను, ఆరోగ్యశ్రీ పథకం వివిధ రకాల సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా చిలాపూర్ గ్రామ సర్పంచ్ శానగొండ స్వరూప మాట్లాడుతూ ఈ యొక్క ఉచిత వైద్య కంటి శిబిరం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో సుమారు 250 కి పైగా ప్రజలు రక్త పరీక్షలు కంటి పరీక్షలు అవసరమైన వారికీ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలాపూర్ సర్పంచ్ శానగొండ స్వరూప,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, శానగొండ శ్రావణ్ కుమార్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్.ఎఫ్.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విద్యార్థుల

**-సమస్యలు పరిష్కరించేంత వరకు ఎస్.ఎఫ్.ఐ పోరాటం ఆగదు...**
**-ఎస్ఎఫ్ఐ. చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 30,( మన వార్త ప్రతినిధి )** విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి.. మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో, “అధ్యయనం -పోరాటం“ నినాదంతో డిసెంబర్ 29,30,31 తేదీలలో 8 మంది తోటి ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు.. కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన , చరిత్రని వక్రీకరించే విద్యను నేడు విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ కూడా ఒక తాగుబోతులకి మంత్రిని కేటాయిస్తారు తప్ప విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రిని నియమించి, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మైసంపల్లి రాహుల్ తాడూరి భరత్ కుమార్ డివిజన్ నాయకులు కర్రోల లెనిన్ రాజ్ ఎర్ర బోస్ ఆదిత్య పాకనాటి సంజయ్ అమూల్య అమూల్య జ్యోతి రమ్య ఆకాంక్ష అర్చన శిరీష తదితరులు పాల్గొన్నారు



## అన్నదానం, ఫుట్ పాత్ లపై చలిలో నిద్రిస్తున్న అభాగ్యులకి బ్లాంకెట్ల పంపిణీ

**–రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శేరిలింగంపల్లి అమ్మ అను ఫౌండేషన్...**

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 30 (వన వార్త న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని యువత ముందుకు వచ్చి అమ్మ అను ఫౌండేషన్ (ఏ ఏ ఎఫ్ ) అనే ఫౌండేషన్ పెట్టి కొన్ని వందలాది పిల్లలకి సమయం కీ



అన్నం దొరకని వాళ్లకి ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ద్వారా ముందుకొచ్చి వాళ్లకు తోచి నంత సహాయం చేస్తున్నారు. దాదాపుగా రెండు ఏళ్ల నుండి 219 వారాలు అన్నదాన కార్యక్రమం లను విజయవంతంగా నిర్వహించారు . అమ్మ అను ఫౌండేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫుట్ పాత్ మీద పడుకునే వాళ్లకి బ్లాంకెట్స్, ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. అమ్మ అను ఫౌండేషన్ యువత చేస్తున్న కార్యక్రమంలను స్ఫూర్తి గా తీసుకొని యువత ముందుకొచ్చి సామాజిక బాధ్యత గా అవసరత ఉన్న నిస్సహాయ స్థితిలో ఉన్న వాళ్లకు తోచిన విధంగా సాయం చేసి, అన్నదానం మహాదానం లాంటి సేవలు అందించాలని వారు తెలిపారు.

## అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరము



**–మిత్రా కంటి ఆసుపత్రి వనపర్తి వారి సౌజన్యంతో..**

**పెబ్బేరు.డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి)** అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత కంటి క్యాంపు నిర్వహించడం జరిగింది సందర్భంగా ఈ కార్యక్రమం ప్రజల కోసం చేస్తున్న ఈ మంచి కార్యక్రమని కాబట్టిని పెబ్బేరు పట్టణ ప్రజల కోసం ఉచిత కంటి క్యాంప్ నిర్వహించడం జరిగింది ఇలాంటి బృహతరా కార్యక్రమాన్ని వందల మంది పాల్గొన్నందుకు సంతోషంగా ఉంది వారందరికీ మెడిసిన్స్, ఐ డ్రాప్స్ మరియు కొందరికి అద్దాలు ఇవ్వడం జరిగింది.నికావున ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ముఖ్య అతిథులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, కొంతం దయాకర్ రెడ్డి, గంధం రంజిత్,షబ్బీర్, రాములు యాదవ్, భాను ప్రకాష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, నేష నరసింహ, అసెంబ్లీ, మండల, పట్టణ, సీనియర్. కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు.యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ పెబ్బేర్ రాజేష్,మండల కోఆర్డినేటర్ సాయి తేజ గౌడ్, పెబ్బేర్ టౌన్ యూత్ కాంగ్రెస్ వినోద్ కుమార్ కార్యకర్తలు.యువకులు.అందరూ పాల్గొన్నారు

## ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా సర్పంచులందరిని కనుక్కొని కృషి చేస్తా



**కల్వకుర్తి. డిసెంబర్ 30. మన వార్త ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక.తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు గా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం లోని తాండ్ర గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి హైదరాబాద్ లో మంగళవారం రోజు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూతన సర్పంచ్ ల సమావేశంలోఏకగ్రీవంగాఎన్నికయ్యారు,రాష్ట్రం లోని అన్ని గ్రామాల సర్పంచులుఏకాభిప్రాయంతోఆయననుసంఘంఅధ్యక్షుడిగాఎన్నుకున్నారు,ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు భారీ సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సౌదని భూమన్న యాదవ్ నియామకపత్రంఅందించారు,అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్రంలోని అన్ని గ్రామాలసర్పంచులకుకృతజ్ఞతలుతెలిపారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా సర్పంచులందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.గ్రామాల మధ్య సమన్వయం పెంచి, స్థానిక సమస్యలనుప్రభుత్వదృష్టికితీసుకెళ్లడంలో సర్పంచుల సంఘం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా తాగునీరు,రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, పాఠశాలలు,ఆరోగ్య సదుపాయాల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు.గ్రామపంచాయతీలకు సంబంధించిన నిధుల కేటాయింపులుఅభివృద్ధి పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను సమిష్టిగాపరిష్కరించేందుకుసర్పంచులందరితోకలిసికృషిచేస్తాననిహామీఇచ్చారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుప్రతిఅర్హుడికిచేరేలాసర్పంచులందరూసమన్వయంతోపనిచేయాల్సినఅవసరం ఉందనిఅన్నారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా సర్పంచుల సంఘాన్ని బలోపేతం చేసిప్రజలకుమెరుగైనసేవలుఅందించేందుకు కృషి చేస్తానని ఆశాదీప్ రెడ్డి స్పష్టం చేశారు.

## శతకోటి హరే రామ నామ యజ్ఞంలో పాల్గొన్న సర్పంచ్ రమేష్

**–పాండురంగ ఆశ్రమంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు...**

**–హరే రామ హరే కృష్ణ నామ జపంతో భక్తిపారవశ్యమైన ఆశ్రమం...**

**సిద్దిపేట జిల్లా,డిసెంబర్ 30,( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం భవనంద పూర్



శ్రీ పాండురంగ ఆశ్రమంలో గత వారం రోజులుగా శతకోటి హరే రామ యజ్ఞం భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు, పరిసర ప్రాంతాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని హరే రామ హరే కృష్ణ నామ జపం చేనస్తా భక్తిని చాటుకుంటున్నారు, మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు శతకోటి హరే రామ యజ్ఞంలో పాల్గొన్న భావనందపూర్ సర్పంచ్ రమేష్, పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ మాట్లాడుతూ అందరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ భావనంద ఆశ్రమంలో శతకోటి హరే రామ నామ యజ్ఞం నిర్వహించడం గొప్ప విషయం అని, రామనామ స్మరణ చేసిన,లిఖించిన పుణ్యం లభిస్తుందని తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి హరే రామ నగర సంకీర్తన చేస్తున్నటువంటి భక్తులు ఒకే దగ్గరికి చేరుకొని శతకోటి హరే రామ నామ యజ్ఞం లోక కళ్యాణార్థం నిర్వహించడం అభినందనీయమని ఇంత మంచి కార్యక్రమములో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు

## ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించుకోవాలి




**–నూతన సంవత్సర వేడుకల్లో పరిమితులు దాటితే కఠిన చర్యలు...**

**–బెజ్జంకి ఎస్సై సౌజన్య...**

**బెజ్జంకి,డిసెంబర్ 30 (మన వార్త రిపోర్ట్)** న్యూ ఇయర్ వేడుకలసందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా బెజ్జంకి ఎస్సై సౌజన్య మంగళవారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు సూచించారు.న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రోడ్లపై కేకులు కట్ చేయకూడదు . మరియు డీజే లు పెట్టకూడదనీ, వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే సంతోషంగా నిర్వహించుకోవాలని,మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్ల పై వెళ్తున్న వారిని ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అనవసరంగా బయటకు పంపి ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. మండల ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించుకోవాలని ఎస్సై సౌజన్య విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే



రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంలో పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో పాఠ్యాంశాలు బోధించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేలాది కళ్ళల్లో వెలుగులు నింపుతూపేద కుటుంబాలకు పెద్ద కొడుకులానిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి డిసెంబర్ 30 మన వార్త ప్రతినిధి** మాడుగుల మండలంలో 143 మంది కంటి శుక్లాలపేషెంట్లకుఆపరేషన్లుపూర్తిచేసివిజయవంతంగాముగిసిన సుంకిరెడ్డి నాల్గవ(4వ)కంటి వైద్య శిభిరం.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్



పార్టీ రాష్ట్ర నాయకులు& టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిశంకర నేత్రాలయ చెన్నై వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం.తొమ్మిదిరోజులశిబిరానికి. 5,500 మందికి పైగా శిబిరానికి హాజరవ్వగా3,800 మందికిపైగా ఉచిత కంటి పరీక్షల నిర్వహణ2,600 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ143 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా అపట్లేషన్లు పూర్తి,ఈ సందర్భంగా ముగింపు వేడుకకు హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ.ఐక్యత ఆరోగ్య భరోసా అనే కార్యక్రమంలో బాగంగామేము నియోజకవర్గ వ్యాప్తంగా మూడు ఉచిత ఐ క్యాంప్ లు పూర్తి చేసుకొని,నాల్గవ క్యాంప్ మాడుగులలోగ్రామీణ ప్రాంత ప్రజలకుఅందుబాటులోసౌకర్యవంతంగా ఏర్పాటు చేసి,అవసరమైన వారికి కంటి అద్దాలు మరియు ఖర్చుతో కూడుకున్న కంటి ఆపరేషన్లుఉచితంగాఅందించి,వారికి నిరుపేదలకు కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ వారికి భరోసానివ్వడమే ధ్యేయంగా ముందుకుసాగామనిఇప్పటి వరకు నియోజక వర్గ వ్యాప్తంగా 568 మందికి విజయవంతంగా కంటి శుక్లాలఆపరేషన్లుపూర్తిచేశామని,10వేల మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల, పంపిణీ చేశామని మా ఈ క్యాంప్ ను సద్వినియోగం చేసుకున్న మాడుగుల మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రతి వ్యక్తికీ దాదాపు కంటి సమస్యను తీర్చే ప్రయత్నం చేశామని మా ఈ ప్రయత్నంవిజయవంతంఅయ్యిందని భావిస్తూ,మా సేవలు ఇలాగే కొనసాగుతాయని ప్రతి పేదవాడికి వైద్యం అనేది భారం కావొద్దని అందుకు తగ్గట్టుగా మేము మరిన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతామనితెలియజేశారు.ఈ సందర్భంగాకంటివైద్యశిభిరంసేవలువినియోగించుకున్న ప్రజలు మాట్లాడుతూఇంత గొప్ప కార్యక్రమాన్ని మాడుగుల మండలంలో ఏర్పాటు చేసి మా కంటి సమస్యలను తీర్చి,మాకు చూపును అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ,మాకు పెద్ద కొడుకుల అన్ని తానై వారి ఆపరేషన్లు చేయించాడని జీవితాంతం సుంకిరెడ్డి సేవను మరువబోమని,వారికి ఎల్లపుడు తోడుగాఉంటామనితెలియజేశారు.ఈకార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి & సుంకిరెడ్డి సుభాషిణి తో పాటుశంకర నేత్రాలయ వైద్యులు డా. ఆర్తీ రాజ్ కుమార్ మరియు రాజీవ్ కుమార్. ఇంచార్జ్ బాను ప్రకాష్ రెడ్డి మరియు ఐక్యత మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి, సబ్యులు నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు


**–పల్లకి సేవలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ డిసెంబర్ 30 (మన వార్త)** వేములవాడ: దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి



వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను అర్చకులు పెద్ద సేవపై ప్రతిష్ఠించి, ఆలయం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేయించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో పాల్గొని స్వయంగా పల్లకిని మోశారు. ౧రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆలయ నిబంధనల ప్రకారం ఏకాంతంగా పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనం కల్పించారు.నిఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి నాడు స్వామివారిని దర్శించుకోవడం, పల్లకి సేవలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజలందరికీ శుభసూచికమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం స్వామివారి ఆశీస్సులతో మరింత విజయవంతంగా ముందుకు సాగాలని, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....



**రుద్రంగి మండలం డిసెంబర్ 30 (మన వార్త)**రుద్రంగి మండల కేంద్రంలో ఆహ్లాదపర్వతం పై కొలువుదీరిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాన్ కుటుంబసభ్యులతో కలసి దర్శించుకున్నారు.. నిఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.నిస్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు...

## గొౖరెలకు మేకలకు నట్టల మందు వేసిన పడకల్ సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి

**కల్వకుర్తి.డిసెంబర్ 30 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో ఈరోజు నట్టల మందులు గొౖరెలకు మేకలకులకు పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్



రెడ్డి వేయడం జరిగింది.దాదాపు రెండు సంవత్సరాల నుంచి మందులు రాలేదు జి.ఎం.పి.ఎస్ సంఘం పోరాటాల ఫలితంగా ఎన్నోసార్లు కలెక్టర్ ఆఫీసులో మండల ఆఫీసులో వినతి పత్రాలు ఇవ్వడంతోగతప్రభుత్వంపట్టించుకోకపోవడంతో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంముందుకొచ్చింది.జి.ఎం.పి.ఎస్.సంఘం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నట్టల మందు రావడం జరిగిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి అలాగే పడకల్ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి కి సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పడకల్ సర్పంచి సునీత. తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి.ఉప సర్పంచ్ రాఘవేందర్. సొసైటీ అధ్యక్షులు. జల్లుల పెంటయ్య వార్డ్ మెంబర్ లు.గ్రామయువకులు గ్రామ పెద్దలు గొర్ల కాపర్లు. తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్...

**యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ 30 మన వార్త జిల్లా ప్రతినిధి.** తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా



అక్షాంశ్ యాదవ్ మంగళవారం రోజు తన బాధ్యతలను స్వీకరించారు. ఇన్ని రోజులు రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పాటు అయింది. ఈ మేరకు ఇప్పటి వరకు డీసీపీగా భాద్యతలు నిర్వర్తించిన అక్షాంశ్ యాదవ్ నేటి నుంచి ఎస్పీగా భాద్యతలను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా డిజిపి , రాచకొండ సి పి సుధీర్ బాబు తనపై పూర్తి నమ్మకంతో పెట్టిన బాధ్యతలను తూచా తప్పకుండా..ఎలాంటి రాగదేశాలకు పోకుండా విధులను నిర్వహిస్తానని యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతానని , జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించే విధంగా చూస్తానని , గంజాయి , డ్రగ్స్ , విక్రయ దారులను వినియో గదారులను పూర్తిస్థాయిలో నియంత్రించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణ ఏసిపి , రూరల్ ఏసిపి , సిఐలు , ఎస్ఐలు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆకాంక్ష యాదవును పుష్పగుచ్ఛాలి ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం...




**వేములవాడ డిసెంబర్ 30 (మన వార్త )**బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో జనవరి 1 నుంచి 6 వరకు వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో అక్యుప్రెషర్, సుజోక్, అయస్కాంత, వైబ్రేషన్ థెరపీ పద్ధతులతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ తెలిపారు.నిఎలాంటి మందులు వినియోగించకుండా శరీరంపై ఒత్తిడి, అయస్కాంత పద్ధతుల ద్వారా వివిధ రకాల వ్యాధులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. నిఈ శిబిరంలో అక్యుప్రెషర్ నిపుణులు ముకేష్ చౌదరి (ణూూ), గురుప్రీత్ సింగ్ (ణూూ) పాల్గొని మోకాలి నొప్పులు, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి, రక్తపోటు, మధుమేహం, గ్యాస్, మలబద్ధకం, సయాటికా, దీర్ఘకాలిక తలనొప్పి, కంటి□ముక్కు□గొంతు సమస్యలు, పక్షవాతం, ఫైల్స్, డిప్రెషన్, మానసిక ఒత్తిడి, చేతులు□పాదాల్లో తిమ్మిరి వంటి వ్యాధులకు చికిత్స అందించనున్నారు.నిచికిత్స పూర్తిగా ఉచితమని, ఒక్కసారి మాత్రమే రూ.100 రిజిస్ట్రేషన్ ఫీజు ఉంటుందని తెలిపారు. జనవరి 1 నుంచి 6 వరకు ఉదయం 8 గంటల నుంచి 2 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.నిఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవాలని రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి మారం కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్ తదితరులు కోరారు. ఉచిత ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేయాలని బీసీ నేతలు, సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):**విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతిగదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి



**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):** జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ లతో కలిసి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలని, పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించి ఉండకుండా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జనవరి 1, 2026న పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితా తయారు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగునీటికి సమస్య రాకుండా నిరంతరం ప్రతి నివాసానికి త్రాగునీరు అందించేందుకు ముందస్తు కార్యచరణ రూపొందించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధ్యం

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):**వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల



సమావేశ మందిరంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి ఈ.శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, పశు వైద్య – పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు మాత్రమే కాకుండా వాణిజ్య పంటలు, కూరగాయల సాగు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం అధిక మొత్తంలో ఉన్నందున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూల ప్రాంతాలను గుర్తించాలని, పంట సాగుతో కలిగే లాభాలపై రైతులకు వివరించి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. తద్వారా జిల్లాకు నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందుతుందని, రైతులకు ఆర్థికంగా లాభం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నమోదు అయిన సాగు విస్తీర్ణానికి అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం అవసరమైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం యూరియా అందించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు వైద్య – పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలి

**వేములవాడ, డిసెంబర్ 30 (మన వార్త)**మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నివచ్చే ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో వేములవాడ లోని




భీమేశ్వర సదన్ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశాన్ని మంగళవారం జాతర ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బీ గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.నిఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భక్తులు భీమేశ్వర ఆలయంలో స్వామి వారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని వివరించారు.నివేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు, నిర్మాణాలు పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తిప్పాపూర్ ఆర్ టీ సీ బస్ స్టాండ్ లో తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. పారిశుధ్య పనుల నిర్వహణ వేములవాడ మున్సిపల్, జిల్లా పంచాయతి అధికారి సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఎక్కడా ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని, అందరి ఫోన్ నంబర్ లు ఉండాలని తెలిపారు. ఈ కేంద్రాల్లోని వారికి ఆలయానికి సంబందించిన పూర్తి సమాచారం ఉండాలని ఆదేశించారు. జాతర విధుల్లో పాల్గొనే అన్ని శాఖల అధికారులు వారి సమగ్ర యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలిపారు. జాతరకు వచ్చే వీఐపీల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని వివరించారు. వేములవాడ లో కావాల్సిన సైన్ బోర్డ్, సి సి కెమెరాలు ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్ లను తమకు అప్పగించాలని వివరించారు. నిసమావేశంలో ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాబాయి, ఆలయ ఈఓ రమాదేవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు ఉన్నారు.

# మెనూ కచ్చితంగా పాటించాలి


**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-వేములవాడ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ...**

**వేములవాడ, డిసెంబర్ - 30 (మన వార్త)**విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నివేములవాడ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల



విద్యాలయం(మానాల)లో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. నిఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు.

## పాములపర్తి రామాలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 30, ( మన వార్త ప్రతినిధి)** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి శ్రీ సీతారామ ఆలయంలో మంగళవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరి పంతులు మాట్లాడుతూ, అందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ సీతారామ ఆలయంలో మూలవిరాట్ కు విశేష పూజలు నిర్వహించి పల్లకి సేవతో పాటు విశేష పూజలు నిర్వహించడం జరిగిందని ఉదయం 5 గంటల 30 నిమిషాలకు ఉత్తర ద్వారం గుండా పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే పునర్జన్మ ఉంటది అని సర్వపాపాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## వేములవాడ నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు



**-వేములవాడ నియోజకవర్గ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఇంచార్జ్...**
**-తుపాకుల రవి ముదిరాజ్....**

**వేములవాడ డిసెంబర్ 30 (మన వార్త)** వేములవాడ నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ ముదిరాజ్ సంక్షేమ సంఘం ఇంచార్జ్ తుపాకుల రవి ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,వేములవాడ నియోజకవర్గం లో గెలిచినా ముదిరాజ్ సోదరులకు సోదరిమణులకు సర్పంచులకు, ఉప సర్పంచులకు,వార్డు సభ్యులుగా గెలిపొందిన వారందరికీ ముందస్తు గా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, కథలాపూర్, మేడిపెల్లి, భీమారం, మండలాలలో ముదిరాజులు ఇదే చైతన్యం తో రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ లుగా గెలవాలని అందరి మన్ననలు పొంది ప్రజాసేవ చేయటానికి ముందుకొచ్చి ముదిరాజులందరిని చైతన్య పరుస్తూ బతుకు బాగు కోసం ఒక మార్పును తీసుకరావాలని అన్నారు. గెలిచినా గౌరవ సభ్యులందరినీ పేరుపేరునా కోరుచున్నాను. మార్పుకోసం అడుగులు ముందుకు వేద్దాం. నిఇతరులతో విలువగా బతుకుదాం. రాబోయే నూతన ఏడాది ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు, ఆనందాన్ని తీసుకురావాలని కోరుకుంటున్ననని ఆకాంక్షించారు. వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం, వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ అహర్నిశలు కృషిచేస్తున్నారని సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని ఎన్నో ఆశలు, ఆనందాలు, సంతోషాలను మోసుకువస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామని చెప్పుకొచ్చారు.

## కిష్టంపేట ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడిగా ఉగిలే (గంగు) శ్రీనివాస్



**-ఉపాధ్యక్షులు గా బోరుగాయ ప్రసాద్...**

**చందుర్తి, డిసెంబర్ 30. (మన వార్త)** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ఆర్య క్షత్రియ సంఘం నూతన పాలక వర్గం మంగళవారం కొలువు దిరింది. సంఘం అధ్యక్షులు గా ఉగిలే (గంగు) శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా బోరుగాయ ప్రసాద్,క్యాషియర్ గా అంబిరి శేఖర్, కోశాధికారి గా లింగంపెల్లి తిరుపతి,నిపాలకవర్గ సభ్యులు గానిఊగిలే (పెద్దోళ్ల )శ్రీనివాస్నిపకిడే రామకృష్ణ లను ఏకగ్రీవంగా అరే క్షత్రియ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగు శ్రీనివాస్ మాట్లాడుతూ, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ కుల మిత్రుల సంక్షేమం, ఐక్యత కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు, యువకులు, పాల్గొన్నారు.

## ఎల్లికట్ట గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి. డిసెంబర్ 30 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోని ఎల్లికట్ట గ్రామంలో నీటి సమస్య ఉందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి గ్రామ సర్పంచ్ తీసుకువెళ్లగా వెంటనే తన సొంత డబ్బులతో కొత్త మోటర్ కొనిచ్చి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడం జరిగింది. ఉప్పల వెంకటేష్ తమ గ్రామానికి అండగా ఉండిసమస్యనుపరిష్కరించినందుకుగ్రామసర్పంచు,ఉపసర్పంచ్ సుమిత్ర భీమయ్య. కేశవులు మాట్లాడుతూ ఎల్లికట్ట గ్రామంలో ప్రధాన సమస్యగా మారిన నీటి సమస్యను బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన వెంటనే స్పందించి సొంత డబ్బులతో కొత్త మోటర్ కొనిచ్చి ఎల్లికట్ట గ్రామ ప్రజల దాహాన్ని తీర్చడం జరిగిందని ఆయనకు ఎల్లికట్ట గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమిత్ర భీమయ్య, ఉపసర్పంచ్ కేశవులు,రాజు, రవి, ఆంజనేయులు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలకు కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలియజేసే బాధ్యత యువ కాంగ్రెస్ కార్యకర్తలదే- నితూమాటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**మధిర, డిసెంబర్30( మన వార్త)** మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మదిర నియోజక వర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నినినియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన



ఈ కార్యక్రమంలో ఐదు మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నియోజకవర్గ మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా తూమాటి నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో నిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు, ఉచిత బస్సు ప్రయాణం నుండి నేటి సన్న బియ్యం వారికి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే సొంతం అని వారు కొనియాడారు. ని200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర గృహాలు, సన్న బియ్యం, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు, హాస్టల్స్ లో విద్యార్థులకు మిస్ చార్జీల పెంపకం ఇలా అనేక విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ముందుకు సాగుతున్న వేళ ఈ పథకాలన్నీ ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ దే అని నవీన్ రెడ్డి గారు తెలిపారు. నిని నూతనంగా రావినూతల సర్పంచ్ గా ఎన్నికైన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రూ నాయక్ ను తూమాటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నినిమధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ కృషి చేయాల్సిందిగా కోరారు , వారు కమిటీలను స్పష్టమైన ప్రణాళికతో కూడిన కార్యచరణను వివరించారు. నిత్వరలో గ్రామంలో పార్టీ కోసం పనిచేసే యువతి యువకులను గుర్తించి వారిని కమిటీ లోకి తీసుకోవాలి అని సూచించారు ,గ్రామ కమిటీలకు ప్రతి గ్రామం నుండి ముగ్గురు పేర్లు సూచించాలి అని తెలిపారు ,నినిమండలాల వారీగా యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తూ పనితీరు ఆధారంగా యువజన కాంగ్రెస్ లో ప్రమోషన్ తో పాటు ఖాళీగా ఉన్నటువంటి పదవులకు కొత్త ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. నినిఈ కార్యక్రమంలో ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర, ఎర్రుపాలెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు , జనప్రియ కుమార్ , సురేష్, నంద్రు బాబూరావు , పర్సగానీ వేణు ,జంగం రాజేష్ , బద్రు నాయక్ , రాజీవ్ గాంధీ , బిచ్చాల అన్వేష్ ,కందుల పవన్ ,ప్రవీణ్ కుమార్ ,లక్ష్మణ్ , వసీం, గోపి నాథ్ ,రాహుల్ ,కార్తీక్, సాయి,వాసుదేవ్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు

## హబ్సిపూర్ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులను ఓడిన సర్పంచ్ అభ్యర్థి సత్కారం కొక్కడగల్ల రాజేశ్వరి స్వామి




**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 30, ( మన వార్త ప్రతినిధి)** దుబ్బాక మండలం హబ్సీపూర్ గ్రామంలో మొన్న జరిగిన ఎన్నికల్లో ఓడిన సర్పంచ్ అభ్యర్థి కొక్కడగల్ల రాజేశ్వరి స్వామి, గెలిచిన సర్పంచ్ బాలెంల శ్రీలత, రామచంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ బోల్గం ప్రవీణ్ గౌడ్, వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. అలాగే భారత రాజ్యాంగ ప్రతిమ,ను అందించడం జరిగింది. అనంతరం స్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని గ్రామ అభివృద్ధి లక్ష్యమని అన్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల కోసం విభేదాలు పెట్టుకోకుండా ప్రజాస్వామ్య బద్ధంగా కలిసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. సర్పంచ్ గా ఓడినా గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎస్,జిల్లా కార్యదర్శి జోగు అనిల్, మీరుదొడ్డి స్వామి, కొక్కడగల్ల రాజు, కొక్కకడగల్ల. గణేష్, నర్సగల్ల,సతీష్ పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 30 (మన వార్త)** ప్రి, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నిప్రి, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు, తదితర అంశాలపై



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా అధికారులు, ఎంఈఓలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నిఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ దరఖాస్తులు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు నిఅర్హులైన విద్యార్థులు అందరూ ప్రి, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. స్కాలర్షిప్ నమోదు కోసం ఎవరికైనా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకుంటే వాటిని వెంటనే సంబంధిత విద్యార్థికి అందించే బాధ్యత సంబంధిత తహసీల్దార్ చూసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన అందరు విద్యార్థులు పోస్ట్ ,ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం నమోదు అయ్యేలా చూడాలన్నారు. నిసమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్సీడీఓ రవీందర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ భారతి, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సర వేడుకల పై పోలీస్ నిఘా ఉంటుంది




**-ఎస్ఐ యం కాశీనాథ్...**

**జహీరాబాద్, డిసెంబర్ 30 (మన వార్త):** నూతన సంవత్సర వేడుకల పై పోలీస్ నిఘా ఉంటుందని జహీరాబాద్ గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం కాశీనాథ్ ప్రజలకు సూచించారు. సంబరాల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఫాం హౌస్ లలో, బహిరంగ ప్రదేశాల్లో పోలీస్ నిఘా ఉంటుందని, రహదారులపై కేక్ కటింగ్ చేయరాదని, హోటళ్ళు, రెస్టారెంట్లు సమయ పాలన పాటించాలని, ఈవెంట్లలో డ్రగ్స్, నిషేధిత పదార్థాలు వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మద్యం సేవించి వాహనం నడిపితే భారీ జరిమానా, లైసెన్స్ రద్దు తో పాటు జైలు శిక్ష తప్పదన్నారు. పట్టణంలో ప్రత్యేక పోలీసు తనిఖీ బృందాలు ఉంటాయని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, అతివేగం, సైలెన్సర్ శబ్దాలతో ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేయబడునన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై షీ టీమ్స్ నిఘా ఉంటుందని, అత్యవసర సహాయం కొరకు డైల్ 100 లేదా 112 కు ఫోన్ చేయాలన్నారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకుంటూ, పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

# దివ్యాంగుల హక్కులపై వినతి..



**ఇల్లంతకుంట,డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు,రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన మారవేణి చంద్రశేఖర్ యాదవ్ మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తెలంగాణ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి దివ్యాంగుల సమస్యలపై విజ్ఞప్తి చేశారు. అలాగే వికలాంగులకు చేయూత ఆసరా పెన్షన్‌ను రూ. 6,000కు పెంచాలని,ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు తగిన ఉపాధ్యాయులను కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు.

## వడియారం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సాయికుమార్ గౌడ్



**చేగుంట డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం వడియారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ ను స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో చెన్నారెడ్డి ఎంపిఓ ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ వడియారం గ్రామ అభివృద్ధికి ముందుండాలి ప్రతి పనికి ప్రజల సహకారం ఉండాలి నేను మీలో ఒకడిలా ఉంటాను.మన గ్రామని అభివృద్ధి చేసుకుందాం మండలంలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేవరకు ఊరుకోను అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి ఎంపీఓ ప్రశాంత్ సెక్రటరీ విజయపాల్ రెడ్డి సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఉప సర్పంచ్ నాగరాజు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రెండు నివాస పూరి గుడిసెలు దగ్ధం భారీగా నష్టం...

**చిన్న శంకరంపేట డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో రెండు నివాస పూరి గుడిసెలు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. నిచింతకింది నర్సమ్మ ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో లక్ష రూపాయల నగదు, 2 క్వింటాళ్ల బియ్యం, వస్త్రాలు, నిత్యావసర సరుకులు పూర్తిగా దగ్ధం కావడంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో బయటపడింది.నిచింతకింది శంకర్ చెందిన నివాస కురిసే దగ్ధం కావడంతో రెండు లక్షల యాభై వేల రూపాయల నగదు, 5 తులాల బంగారం , 80 తులాల వెండితో పాటు వస్త్రాలు, నిత్యావసర సరుకులు పూర్తిగా కోల్పోయారు.నిఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని మాజీ ఎంపిటిసి నాగరాజు కోరారు.

## అక్రిడిటేషన్ కార్డుల పేరుతో జర్నలిస్టులను విడగొట్ట వద్దు



**గజ్వేల్ డిసెంబర్ 30 మన వార్త ప్రతినిధి** జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని టి యు డబ్ల్యూ జే (H- 143)డిమాండ్ చేసింది. అసెంబ్లీ సమావేశాలు నడుస్తూ నేపథ్యం లో జర్నలిస్టుల అక్రెడిటేషన్ ల విషయం పై 252 జీవో సవరణ చేసే విషయాన్ని అసెంబ్లీ లో లేవనెత్తాలని ఉమ్మడి మెదక్ జిల్లా శాసన మండలి సభ్యుడు యాదవ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు గరిదాస్ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు కనీస హక్కుగా ఇచ్చే అక్రిడిటేషన్ కార్డులను భారీ స్థాయిలో తగ్గిస్తూ, డెస్క్ జర్నలిస్టులకు వేరుగా బ్యూరో జర్నలిస్టులకు వేరుగా రెండు కార్డుల విధానాన్ని తీసుకువచ్చి జర్నలిస్టుల మధ్య విభజన రేఖలు ఇస్తున్న 252 జీవోను వెంటనే సవరించాలని అన్నారు. గతంలో ఉన్న 239 జీవో ఆధారంగా 23 వేల కార్డులు రాగా నూతనంగా తీసుకొచ్చిన జీవోతో 13 వేల కార్డులు తగ్గనున్నాయని నూతనంగా వచ్చిన ఈ జీవోను బట్టి తెలుస్తుందనీ, ఇలా జరిగితే జర్నలిస్టులకు తీరని అన్యాయం ఈ ప్రభుత్వం చేసినట్లు అవుతుందన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై మీరు సభలో చర్చించి ప్రభుత్వానికి మీ ద్వారా తగు సూచన చేసి జీఓ సవరణ విషయంలో జర్నలిస్టు సమాజానికి మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సభ్యులు కరుణాకర్, ఆభోద్దీన్, రాజు, ప్రవీణ్, మల్లేశం, ఖాదర్ పాషా, మురళి, గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముది...**

**మంచిర్యాల, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.




మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టిఈ పోల్ పోర్టల్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ కమిషనర్లు తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలయత్ అలీ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రెండు నివాస పూరి గుడిసెలు దగ్ధం భారీగా నష్టం...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో రెండు నివాస పూరి గుడిసెలు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. నిచింతకింది నర్సమ్మ ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో లక్ష రూపాయల నగదు, 2 క్వింటాళ్ల బియ్యం, వస్త్రాలు, నిత్యావసర సరుకులు పూర్తిగా దగ్ధం కావడంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో బయటపడింది.నిచింతకింది శంకర్ చెందిన నివాస కురిసే దగ్ధం కావడంతో రెండు లక్షల యాభై వేల రూపాయల నగదు, 5 తులాల బంగారం , 80 తులాల వెండితో పాటు వస్త్రాలు, నిత్యావసర సరుకులు పూర్తిగా కోల్పోయారు.నిఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని మాజీ ఎంపిటిసి నాగరాజు కోరారు. మెదక్ రామయంపేట ఫైర్ సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో మంటలను చల్లారిచారు.

## అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు...



**రామాయంపేట డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి)**రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక గొప్పలను ఇన్స్పెక్టర్ గోపి సీజ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఝాన్సీ లింగాపూర్ శివారులో అక్రమంగా ఇసుక నిలువ ఉంచినట్టు సమాచారం రావడంతో సంఘటన అవసరానికి చేరుకోవడం జరిగిందని నిలువ ఉంచిన ఇసుక కుప్పల సమాచారాన్ని తహసిల్దార్ రజనీకుమారికి సమాచారం అందించి సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## కొండగట్టు ఆలయం లో అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**కొండగట్టు,డిసెంబర్30 (మనవార్త ప్రతినిధి)** కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం లో ముక్కోటి వైకుంఠ ఏకాదశిహొ ఉత్తర ద్వారా దర్శనాని భక్తిశ్రద్ధలతో భక్తులు దర్శించుకున్నారు. కొండగట్టుహొ ఆలయంలోహొ ప్రత్యేక అలంకరణ తో పూజలు స్వామివారికి పల్లకి సేవ, వైకుంఠ ద్వార దర్శనం అనంతరం స్వామి వారికి పుష్పార్చన తులశార్చన కార్యక్రమాలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన ఏకాదశి. ఇది ముఖ్యంగా శ్రీ మహావిష్ణువు ఆరాధనకు అంకితం. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, బొడ్ల గణేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఏఐటియుసి కార్మికులకు చేసింది శూన్యం

**మందమర్రి, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):**సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘంగా కార్మికులకు చేసింది శూన్యమని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర



కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు ఆరోపించారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కార్మిక సమస్యల పరిష్కారంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పూర్తిగా విఫలమైందని, కార్మికుల ఏ ఒక్క సమస్యను పరిష్కరించ పోగా, ఉన్న సౌకర్యాలను పోగొట్టారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఎన్నికైనప్పటి నుండి గత రెండు సంవత్సరాలుగా కార్మిక సమస్యను పరిష్కరించలేక పోయిందని ఆరోపించారు. క్వార్టర్లు, వారసత్వ ఉద్యోగాలు, డిప్యూటేషన్లు సైతం లేకుండా పోయాయని, కార్మికులకు నష్టం జరుగుతున్న ఏఐటీయూసీ గుర్తింపు సంఘం హోదాలో ప్రేక్షక పాత్ర వహించిందే తప్ప, కార్మిక సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో అనేక మార్లు చర్చించి, కార్మిక సమస్యలు సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేయడం జరిగిందని వివరించారు. ఏఐటీయూసీ తో కార్మికులు పూర్తిగా విసిగిపోయారని, కార్మికుల పక్షాన నిలబడేది ఐఎన్టీయూసీ మాత్రమేనని వారు గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై సత్యనారాయణ, మిట్ట సూర్యనారాయణ, పానగంటి వెంకటస్వామి, రాపర్తి శ్రీనివాస్, డి శంకర్ రావు, కే ఓదేలు, డి చంద్రశేఖర్, ఏ ఆంజనేయులు, డి బిక్షపతి, ఎం సమ్మయ్య, సామ్యూల్, సదయ్య, రమణ, కన్నయ్య, తిరుపతి, డి రమేష్ లు పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ శ్రీనివాసరావు...




**చిన్న శంకరంపేట డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి)** నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలనీ నినిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవనినిజిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,నిసీసీ కెమెరాలతో చట్ట వ్యతిరేక చర్యలపై ప్రత్యేక నిఘాఏర్పాటు చేయడం జరుగుతుందనిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అన్నారు, చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు పలు రికార్డులను తనిఖీ చేశారు, డిసెంబర్ 31 రాత్రి ఎలాంటి ఆర్గనైజ్డ్ వేడుకలకు మద్యం మత్తులో వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, మైనర్లకు మద్యం విక్రయించడం నేరమని తెలిపారు.నిరహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం, వీధి దీపాలు ధ్వంసం చేయడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నిమద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే మూసివేయాలని, బహిరంగ ప్రదేశాలు మరియు ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఏ కార్యక్రమం నిర్వహించినిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్పష్టం చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్ ఎస్సై నారాయణ గౌడ్ ఎస్ బి సి ఐ సందీప్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):** సూర్యభగవానుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశి నే ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి గా పిలుస్తారు. శ్రీ మహావిష్ణువు గరుడ వాహనదారుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని భావిస్తారు. ఈ ఒక్క ఏకాదశికి శ్రీహరిని దర్శిస్తే మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పుణ్యం లభిస్తుందని చెబుతారు. ముక్కోటి ఏకాదశి రోజును పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, పంచముఖి హనుమాన్ దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, పట్టణంలోని మరిన్ని వైష్ణవ దేవాలయాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఉత్తర ద్వారం గుండా అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారు జాము నుండే శ్రీహరి ని దర్శించుకున్నారు. పట్టణంలోని భక్తులు, మహిళలు అయ్యప్ప స్వాములు, గోవింద మాలదారుల దర్శనాలతో పండుగ వాతావరణం నెలకొంది. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికి, స్వామి వారి ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సీఐ కే శశిధర్ రెడ్డి నేతృత్వంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి, స్వామి వారిని దర్శించుకున్నారు. పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయం తో పాటు పలు వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధనగిరి అనంత చార్యులు, నరసింహచార్యులు, కృష్ణ కాంత్ చార్యులు మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం లభిస్తుందని తెలిపారు.

## బోగస్ ఓట్లను తొలగించాలని అధికారులకు వినతి..



**జమ్మికుంట, డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**బోగస్ ఓట్లను తొలగించాలని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి కి మరియు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ వినతి పత్రాన్ని అందజేశారు. అక్రమ ఓట్లు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తక్షణమే సమగ్ర విచారణ జరిపి అక్రమంగా ఉన్న ఓట్లను వెంటనే తొలగించి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఈ దొంగ ఓట్ల (ఓటు చోరీ) విషయంలో అధికారులు చర్యలు తీసుకొని, దొంగ ఓట్లను గుర్తించి ఓటరు జాబితాను శుద్ధి చేయాలని తెలిపారు. అదే విధంగా, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలంతా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో; యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్యా నవీన్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, ప్రశాంత్ సన్నీ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, వార్డు సభ్యులు తాళ్లపెల్లి అంజి, అజ్జు నాయకులు జావిద్, పాతకాల ప్రవీణ్, యేబుషి అజయ్, ఇటుకల గణేష్, సూర్యతేజ రెడ్డి, సాయి తేజ, భగవాన్, అస్సాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తుల తో కిటకిటలాడిన దేవాలయాలు...



**రామాయంపేట డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని తెల్లవారుజామున 5 గంటల నుండి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం ఐదు గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకి సేవ నిర్వహించారు, పాండ చెరువు కట్ట శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం వద్ద ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఉదయం ఐదు గంటలకు స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు అనంతరం భక్తులకు ఉత్తర ద్వార గుండా స్వామి వారి దర్శనం కల్పించారు. రాత్రి ఆలయం వద్ద భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

## డ్రంక్ డ్రైవ్‌పై కఠిన చర్యలు...




**ఇల్లంతకుంట,డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో డిసెంబర్ 31 రాత్రి పలుచోట్ల డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా,ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.డిసెంబర్ 31న డీజేలు ఏర్పాటు చేయడం,బాణాసంచా పేల్చడం నిషేధమని,పోలీసు యాక్ట్ అమల్లో ఉన్నందున బహిరంగంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించరాదని తెలిపారు.ఏవైనా కార్యక్రమాలు నిర్వహించాలనుకునే వారు ముందస్తుగా సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని,మద్యం మత్తులో గొడవలు,కొట్లాటలకు పాల్పడవద్దని హెచ్చరించారు.మండలంలో ప్రత్యేక పోలీసు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరుతూ,మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సర్పంచులకు సన్మానం...



**ఇల్లంతకుంట (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలో నూతనంగా ఎన్నికైన గాలిపెల్లి గ్రామ సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి,పోత్తూరు గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్‌లను మంగళవారం ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్,పాక్స్ మాజీ చైర్మన్ గొడుగు తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ మల్లంకి శ్రీనివాస్,పోత్తూరు మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## చేగుంటలో ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**–ఉత్తర ద్వారం ద్వారా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు...**

**చేగుంట డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి )**చేగుంట మండల కేంద్రం లోని శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరా స్వామి ఆలయం లో నేడు వైకుంఠ ఏకాదశి వేడుకలు ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఆలయ కమిటీ ఆలయమును పూలమాలలతో సర్వంగా సుందరంగా అలంకరించారు. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని, వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు తెల్లవారుజామునే వేచి ఉంటారు అని వైకుంఠ ఏకాదశి రోజున మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని పురాణ కథనం అని తెలిపారు. అలాగే ఈ రోజు ఉపవాసం, పూజ, జాగరణ చేస్తే మోక్షం, పాప విమోచనం పొంది వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం అని అన్నారు.

## పెద్దలింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం...



**ఇల్లంతకుంట,డిసెంబర్ 30 (మన వార్తా ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య ఆధ్వర్యంలో ఆర్ఎక్స్ పర్ట్ సూపర్ స్పెషలిటీ ఈ క్లినిక్ వారు నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు బి.పి.షుగర్,సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవేని రమేష్,రిజినల్ హెడ్ చెని వెంకటేష్,బ్రాంచ్ మేనేజర్ కీర్తన,వార్డు సభ్యులు లింగంపేల్లి అనిల్,దర్శనం మరియ నాయకులు మిసరగండ్ల అనిల్,బొప్ప శ్రీనివాస్,యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు ని పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం




**మంచిర్యాల, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):**బహుజన సమాజ్ పార్టీ బలపరిచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులను మంగళవారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోర్డినేటర్ నిషాని రామచంద్రం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జగిత్యాల, మంచిర్యాల జిల్లాల జోనల్ ఇంచార్జి కాదాశి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఖానాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు కాటం ప్రభాకర్, ఖానాపూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి తుడిచర్ల సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు అద్దకిస్తున్నారా? జాగ్రత్త: నాచారం సీఐ ధనుంజయ




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 30, మనవార్త.**రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ప్రజలందరికీ నాచారం సీఐ ధనుంజయ గౌడ్ హెచ్చరికలు జారీ చేశారు. నాచారం పరిధిలో కంపెనీల వాచ్మెన్, మరెవరికైనా ఇల్లు అద్దెకు ఇవ్వడానికి వారి నుంచి పోలీస్ వెరిఫికేషన్ తీసుకోవాలని సూచించారు. తర్వాత వాచ్మెన్, ఇతర ఇతర పనులకు నియమించుకోవాలన్నా వెరిఫికేషన్ తప్పనిసరి అని సీఐ స్పష్టం చేశారు.

## సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ధారా సురేష్..



**ఇల్లందకుంట, డిసెంబర్ 30, (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు పార్టీలకు అతీతంగా ఇల్లంతకుంట మండల కేంద్రం సర్పంచ్ దార సురేష్ ను ఇల్లందకుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా దారా సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా మర్రివానిపల్లి సర్పంచ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా భూష అశోక్ యాదవ్, రేణిగుంట్ల శ్యామల కుమార్, ప్రధాన కార్యదర్శిగా తోడేటి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా చింతం శ్రీలత రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా బైరెడ్డి రమణారెడ్డి, రామంచ సంపత్, సప్పి మాధవి రాజేష్ ,చర్లపల్లి శ్రీనివాసులను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ధారా సురేష్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని 18 గ్రామాల సర్పంచులకు ఏ సమస్య వచ్చిన ముందుంటానని సర్పంచ్లందరినీ కలుపుకొని ముందుకెళ్తానని ఈ ఎన్నికకు సహకరించిన మండల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికైన సభ్యులను శాలువాలతో పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, కోమల్ రెడ్డి, మర్రి వనపర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి..



**జమ్మికుంట, డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**సూర్యభగవానుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అని అంటారు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే కోరినకొరికలు నెరవేరుతాయని,పాపాలి తొలగి మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.కోటి జన్మల పాపాలను కొనగోటితో తీసివేసేరోజు,వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు.వైకుంఠ ద్వారం ద్వారా అంతర్యామి దర్శనం ఇచ్చారు.నిగోవింద నామస్మరణతో దేవాలయం మారుమోగింది.అదేవిదంగా నిరామాలయం, గీతమందిరం లో దేవతా మూర్తులు ఉత్తర ద్వారశీ నుంచి దర్శనమిచ్చారు. నిదేవాలయాలను సుందరంగా అలంకరించారు.ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు గోత్రనామాల తో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి.

## నూతన సర్పంచ్ మామిడి రాజు ఘన సన్మానం...



**–ఇల్లంతకుంట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో...**


**ఇల్లంతకుంట,డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మామిడి రాజును మంగళవారం ఆటో యూనియన్ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.సర్పంచ్ మామిడి రాజు స్థానిక అభివృద్ధి,ప్రజల సంక్షేమ పనుల్లో చురుకుగా పాల్గొని,మండలంలో పురోగతికి ముఖ్య పాత్ర పోషిస్తారని వారు ఆశావహంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు సావనపెల్లి రవితో పాటు,నరేంద్ర,మల్లేశం,జి.తిరుపతి,అంజి,జగన్,పరశారమ్ రాజు,నారాయణ,డీ.తిరుపతి తదితర సభ్యులు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## జీవో 252లో కొన్ని సవరణలు చేయండి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 30, మనవార్త.** జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించిందిగతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవోలో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.నిగ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు. వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

# రికార్డు సృష్టించిన 'జన నాయగన్' ఆడియో లాంచ్..




**హైదరాబాద్** తమిళ సినీ స్టార్, టీవీకే అధినేత దళపతి విజయ్ నటిస్తున్న తాజా చిత్రం 'జన నాయగన్' ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం చరిత్ర సృష్టించింది. డిసెంబర్ 27న మలేసియాలో ఘనంగా నిర్వహించిన ఈ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 85 వేల మందికి పైగా అభిమానులు, సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో ఇది మలేసియా రికార్డుల గ్రంథంలో ప్రత్యేక స్థానం సంపాదించింది. విజయ్ నటిస్తున్న చివరి చిత్రంగా 'జన నాయగన్'ను ప్రకటించడంతో ఈ ఆడియో లాంచ్‌కు అపూర్వమైన ఆదరణ లభించింది.నిఅదే కారణంగా చిత్ర బృందం మలేసియాను వేదికగా చేసుకుని ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించగా, వేలాదిమంది అభిమానులతో ప్రాంగణం కిక్కిరిసిపోయింది. హెచ్ వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ రాజకీయ నేపథ్య థ్రిల్లర్ చిత్రం జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆడియో లాంచ్ సందర్భంగా విజయ్ వేదికపై అభిమానులతో మాట్లాడడమే కాకుండా, 'దళపతి కచేరి' పాటకు డ్యాన్స్ చేసి అభిమానులను ఉర్రూతలూగించారు. ఆయన ఉత్సాహం, వేదికపై కనిపించిన శక్తి మరోసారి అభిమానులను మంత్ర ముగ్ధులను చేసింది.నిఈ కార్యక్రమంలో హీరోయిన్ పూజా హెగ్డే చీరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. దళపతి విజయ్‌కు తమిళనాటే కాక దేశవ్యాప్తంగా ఉన్న అభిమాన గణం మరోసారి స్పష్టంగా కనిపించింది. సినిమాల పరంగా ఆయన ఇమేజ్ ఎప్పటికీ తగ్గని స్థాయిలో కొనసాగుతుండగా, పూర్తిగా రాజకీయాల్లోకి వెళ్లాలన్న ఆయన నిర్ణయం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది.నిఇప్పటికే తమిళగ వేట్రి కళగం పేరుతో తన రాజకీయ పార్టీని ప్రకటించిన విజయ్, ప్రజాసభలు, రాజకీయ కార్యక్రమాలతో చురుకుగా ముందుకు సాగుతున్నారు. రాబోయే మూడు దశాబ్దాల పాటు రాజకీయాల్లోనే కొనసాగి ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో ఆయన అడుగులు వేస్తున్నారని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో 'జన నాయగన్' చిత్రం విజయ్ సినీ ప్రయాణానికి చివరి చిత్రంగా నిలవనుండటంతో, ఈ ఆడియో లాంచ్ అభిమానులకు భావోద్వేగ క్షణంగా మారింది.


# అభిమాని పెళ్లిలో సూర్య సర్‌ప్రైజ్..





**హైదరాబాద్** తమిళ సినీ స్టార్ సూర్య మరోసారి తన మనసున్న వ్యక్తిత్వాన్ని చాటుకున్నారు. తెరపై మాత్రమే కాదు, నిజ జీవితంలోనూ అభిమానుల పట్ల ఆయన చూపించే ప్రేమకు ఇది మరో ఉదాహరణగా నిలిచింది. తనను ప్రాణంగా ఆరాధించే అభిమాని పెళ్లి వేడుకకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా స్వయంగా హాజరై వధూవరులను ఆశ్చర్యానికి గురిచేశారు.నిఅరవింద్ అనే యువకుడు తన వివాహ వేడుకను మరింత ప్రత్యేకంగా మార్చాలనే ఉద్దేశంతో ఈ సర్‌ప్రైజ్‌ను ప్లాన్ చేశాడు. వధువు కాజల్‌కు సూర్య అంటే అపారమైన అభిమానం ఉండటంతో, ఆ ఆనందాన్ని ఆమెకు అందించాలన్న ఆలోచనతో సూర్యను పెళ్లికి ఆహ్వానించాడు. అయితే ఈ విషయం వధువుకు మాత్రం పూర్తిగా రహస్యంగా ఉంచారు.నివెడ్డింగ్ హాల్‌లోకి తెలుపు రంగు దుస్తులు ధరించి, సాదాసీదాగా సూర్య అడుగుపెట్టగానే అక్కడున్నవారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ముఖ్యంగా వధువు కాజల్ తన కళ్ల ముందు కనిపిస్తున్నది నిజమేనా అన్నట్టుగా కొద్దిసేపు నమ్మలేక నిలిచిపోయింది. ఆ తర్వాత ఆనందంతో భావోద్వేగానికి లోనై, కళ్లలో నీళ్లు తిరిగాయి.నిసూర్య నేరుగా వధూవరుల వద్దకు వెళ్లి, వారి చేతులు పట్టుకుని శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు. ఈ మధుర క్షణాలను అక్కడున్నవారు తమ మొబైళ్లలో చిత్రీకరించగా, ఆ దృశ్యాలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అభిమానుల కోసం ఇలా వ్యక్తిగతంగా సమయం కేటాయించిన సూర్యపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# ఇండియాతో సిరీస్‌లో ధరించిన అరుదైన జ్ఞాపకం..



**సిడ్నీ** ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన దిగ్గజం సర్ డొనాల్డ్ బ్రాడ్‌మాన్‌కు సంబంధించిన అరుదైన జ్ఞాపకం త్వరలోనే వేలానికి రానుంది. 1947□48లో భారత్‌తో జరిగిన చారిత్రక టెస్ట్ సిరీస్ సమయంలో బ్రాడ్‌మాన్ ధరించిన బ్యాగీ గ్రీన్ క్యాప్‌ను వచ్చే నెలలో వేలం వేయనున్నట్లు వెల్లడైంది. స్వతంత్ర దేశంగా తొలిసారి భారత్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన సందర్భంలో ఈ క్యాప్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.నిఆ సిరీస్ సందర్భంగా బ్రాడ్‌మాన్ ఈ క్యాప్‌ను భారత ఆల్‌రౌండర్ శ్రీరంగ వాసుదేవ్ సోహానికి బహుమతిగా ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ క్యాప్ ఇప్పటివరకు ప్రజలకు ప్రదర్శనకు రాలేదు. గత 75 సంవత్సరాలుగా ఇది బ్రాడ్‌మాన్ కుటుంబ స్వాధీనంలోనే ఉంది. క్రికెట్ చరిత్రకు చెందిన అత్యంత విలువైన వస్తువుల్లో ఇది ఒకటిగా పరిగణిస్తామని వేలం సంస్థ తెలిపింది.నిభారత్‌తో జరిగిన ఆ సిరీస్‌లో బ్రాడ్‌మాన్ అసాధారణ ప్రదర్శన కనబరిచాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో 715 పరుగులు సాధించి 178 సగటుతో మెరిపించాడు. మూడు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీతో ఆ సిరీస్‌ను తనదైన ముద్రతో మలిచాడు. ఆ సిరీస్‌ను ఆస్ట్రేలియా 4□0 తేడాతో కైవసం చేసుకుంది.నిఈ చారిత్రక బ్యాగీ గ్రీన్ క్యాప్‌ను జనవరి 26న నిర్వహించే వేలంలో ఉంచనున్నట్లు సమాచారం. క్రికెట్ అభిమానులు, సేకరణకారుల నుంచి దీనికి భారీ డిమాండ్ ఉండే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# భారత గ్రాండ్‌మాస్టర్ చేతిలో పరాజయం..




**దోహా** చెస్ ప్రపంచంలో మరోసారి వివాదాస్పద ఘటన చోటుచేసుకుంది. భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగయిసి చేతిలో ఓటమి పాలైన నార్వే దిగ్గజం మ్యాగ్నస్ కార్ల్‌సన్ తీవ్ర ఆవేశానికి లోనయ్యాడు. దోహాలో జరుగుతున్న ప్రపంచ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఓటమిని జీర్ణించుకోలేక చెస్ బల్లను గట్టిగా కొట్టి తన అసహనాన్ని వ్యక్తం చేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.నిప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ ఛాంపియన్‌గా పేరొందిన కార్ల్‌సన్‌పై అర్జున్ ఎరిగయిసి తన దూకుడు ఆటతీరుతో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. బ్లాక్ పీస్‌లతో ఆడిన అర్జున్ అద్భుతమైన వ్యూహంతో కార్ల్‌సన్‌ను మట్టికరిపించాడు. మ్యాచ్ ముగిసిన వెంటనే కోపంతో కార్ల్‌సన్ చెస్ బల్లపై చేతితో కొట్టగా, క్వీన్ పావు కింద పడిపోయింది. ఇది అక్కడున్న ప్రేక్షకులను ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది.నిఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది జూన్‌లో నార్వే చెస్ టోర్నీలో భారత యువ సంచలనం గుకేశ్ చేతిలో ఓడిన తర్వాత కూడా కార్ల్‌సన్ ఇదే తరహా ప్రవర్తన చూపిన విషయం తెలిసిందే. వరుసగా భారత ఆటగాళ్ల చేతిలో పరాజయాలు ఎదురవుతుండటంతో కార్ల్‌సన్‌పై ఒత్తిడి పెరుగుతున్నట్లు చెస్ వర్గాలు భావిస్తున్నాయి.నిఇక అర్జున్ ఎరిగయిసి ప్రదర్శన విషయానికి వస్తే, ఈ టోర్నీలో ఇప్పటికే 8 విజయాలు నమోదు చేశాడు. రెండు మ్యాచ్‌లు డ్రాగా ముగియగా, ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఓటమి ఎదురైంది. 9వ రౌండ్‌లో కార్ల్‌సన్‌ను ఓడించడంతో అతడు టోర్నీలో కీలక స్థానం దక్కించుకున్నాడు. ఈ ఏడాదిలో కార్ల్‌సన్‌పై ఇది అర్జున్‌కు రెండో విజయం కావడం విశేషం. భారత యువ గ్రాండ్‌మాస్టర్ల ప్రాభవం ప్రపంచ చెస్ రంగంలో రోజురోజుకీ పెరుగుతుండటం ఈ విజయాలతో మరోసారి స్పష్టమైంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com